కోటగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో..
వీక్షించండి చానల్
NS99 CHANNEL
దగా స్థానంలో నిగా వేసే చానల్

దగా స్థానంలో నిఘా వేసే జాతీయ దిన పత్రిక


నీలగిరి శంఖారావం

సమగ్ర సమాచార దర్శిని

తెలుగు జాతీయ దినపత్రిక

నల్లగొండ | సంపుటి :05 | సంచిక :167 | ఎడిటర్ : కోటగిరి చంద్రశేఖర్ | శుక్రవారం 23-10-2026 | పేజీలు : 4 | వెల : రూ. 3/-

2030 నాటికి కూడా కాంగ్రెస్ గెలవలేదు..అమిత్ షా ధ్వజం



న్యూఢిల్లీ,కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి వల్ల ఆ పార్టీ 2030 నాటికి కూడా ఎన్నికల్లో విజయం సాధించలేదని వ్యాఖ్యానించారు. అలాగే, వచ్చే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. యమునా నది శుద్ధి కోసం రూ. 8,941 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ విధానాలపై అమిత్ షా తీవ్రంగా మండిపడ్డారు: కాంగ్రెస్ పార్టీ గెలిచిన చోట ఎన్నికల సంఘం సరిగ్గా పనిచేసినట్లు, ఓడిపోయిన చోట ఈసీపై తప్పుడు ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు.దశాబ్దాలుగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారానికి దూరమైందని, రాహుల్ గాంధీ నిరంతరం తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రతికూల రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.పంజాబ్‌లో ఆప్ పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, రాబోయే ఎన్నికల్లో ఆ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేస్తారని జోస్యం చెప్పారు.

రూ. 9,000 కోట్లతో యమునా నది పునరుజ్జీవనం

యమునా నది కాలుష్యానికి కాంగ్రెస్, ఆప్ ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని అమిత్ షా ఆరోపించారు. యమునా నది శుద్ధి, మురుగునీటి శుద్ధి, మంచినీటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు సంబంధించి రూ. 8,941 కోట్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రధాని మోదీ దార్శనికతతో చేపట్టిన ఈ నది శుద్ధీకరణ లక్ష్యంలో ఇప్పటికే 40 శాతానికి పైగా పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. యమునా నదికి సమగ్ర పునరుజ్జీవం కల్పించిన తర్వాతే 2029 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల మద్దతు కోరతామని ధీమా వ్యక్తం చేశారు. ఉగ్రవాదం, నక్సలిజంపై సాధించిన విజయం తరహాలోనే మాదకద్రవ్యాల మహమ్మారిపై కూడా కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని అమిత్ షా స్పష్టం చేశారు.2029 డిసెంబర్ 31 నాటికి భారతదేశాన్ని పూర్తిగా మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.

21 రోజుల్లో 2400 కోట్ల మద్యం విక్రయాలు



హైదరాబాద్, అక్టోబరు 22, తెలంగాణలో దసరా పండుగ సీజన్‌లో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఎక్సైజ్ శాఖ గణాంకాల ప్రకారం 21 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా రూ.2,454.51 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే అమ్మకాల విలువ 37.02 శాతం పెరిగింది. బీర్ల విక్రయాలు 30.37 లక్షల కేసులకు చేరగా.. గత ఏడాదితో పోలిస్తే 8.82 లక్షల కేసులు అదనంగా అమ్ముడయ్యాయి. బీర్ల అమ్మకాల్లో 40.93 శాతం.. మద్యం విక్రయాల్లో 29.80 శాతం వృద్ధి నమోదైంది. అక్టోబర్ 19న ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి.తెలంగాణలో దసరా పండుగ సీజన్ మద్యం వ్యాపారానికి భారీ ఊతమిచ్చింది. అక్టోబర్ మొదటి 19 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.2,054.51 కోట్ల విలువైన మద్యం విక్రయాలు నమోదు అయ్యాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే అమ్మకాల విలువ 37.02 శాతం పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా బీర్ల విక్రయాల్లో గణనీయమైన పెరుగుదల కనిపించగా.. అక్టోబర్ 19వ తేదీన ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడవడం గమనార్హం.తెలంగాణ ఎక్సైజ్ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. 2026 అక్టోబర్ 1వ తేదీ నుంచి 21వ తేదీ వరకు తెలంగాణలో మద్యం అమ్మకాల విలువ రూ.2,454.51 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయంలో నమోదైన విక్రయాలతో పోలిస్తే ఈసారి 37.02 శాతం వృద్ధి నమోదైంది. పండుగల నేపథ్యంలో మద్యం కొనుగోళ్లు పెరగడం ఈ గణాంకాల్లో ప్రతిబింబిస్తోంది. ఈ నెల ప్రారంభంలో అమ్మకాలు కొంత నెమ్మదిగా సాగినప్పటికీ.. రెండో వారం నుంచి విక్రయాలు భారీగా పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి.

కరెంట్ పోల్ ను ఢీకొన్న కారు.. రెండు కార్లు ధ్వంసం

మేడ్చల్ , మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి వరంగల్ జాతీయ రహదారి లో గురవుఆరం తెల్లవారుజామున కారు కరెంట్ పోల్ ను డీ కొట్టింది. దాంతో స్థంభం విరిగి కారు పై పడి రెండు కార్లు ధ్వంసం అయ్యాయి.

పోలాండ్ ప్రధానితో మోదీ ద్వైపాక్షిక చర్చలు



భారత్‌తో కలిసి 'సహ-అభివృద్ధి' మరియు 'సహ-ఉత్పత్తి'విధానాల్లో భాగస్వాములు కావాలని పోలిష్ కంపెనీలను ప్రధాని మోదీ ఆహ్వానించారు. అంతేకాకుండా, కీలక ఖనిజాలు మరియు బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రక్రియలలో పోలాండ్‌కు ఉన్న సాంకేతిక నైపుణ్యాలను ఉపయోగించుకుని సరికొత్త భాగస్వామ్యాలను ఏర్పరుస్తామని తెలిపారు.

న్యూఢిల్లీ, భారత్ మరియు యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా భారత్-పోలాండ్ భాగస్వామ్యానికి సరికొత్త అవకాశాలు ఏర్పడ్డాయని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. దిల్లీలోని ప్రతిష్టాత్మక హైదరాబాద్ హౌస్‌లో పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించిన అనంతరం జరిగిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. గత రెండేళ్లుగా భారత్-పోలాండ్ దౌత్య సంబంధాలు కొత్త శిఖరాలకు చేరుకున్నాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. విశ్వసనీయమైన ప్రపంచ సరఫరా గొలుసులను అభివృద్ధి చేయడానికి మరియు 2030 నాటికి నిర్దేశించుకున్న ఉమ్మడి ద్వైపాక్షిక వాణిజ్య లక్ష్యాలను సాధించడానికి ఇరు దేశాలు కలిసి పనిచేస్తాయని వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ ప్రస్తావించిన కీలకమైన ఆర్థిక అంశాలు. పోలాండ్ జీడీపీ 1 ట్రిలియన్ డాలర్ల చారిత్రాత్మక మార్కును దాటినందుకు ప్రధాని డొనాల్డ్ టస్క్‌కు మోదీ అభినందనలు తెలిపారు. భారత్ గత త్రైమాసికంలో 7.8 శాతం అద్భుతమైన వృద్ధి రేటును నమోదు చేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని పేర్కొన్నారు. ప్రధాని టస్క్ పెద్ద ఎత్తున వ్యాపార ప్రతినిధి బృందంతో భారత్‌కు రావడం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావడంతో భారత్ నుంచి పోలాండ్‌కు ఎగుమతులు భారీగా పెరిగే అవకాశం ఉందని మోదీ తెలిపారు. యంత్రాలు, రసాయనాలు, ప్లాస్టిక్‌లు మరియు ఇంజినీరింగ్ వస్తువులకు పోలిష్ మార్కెట్‌లో విస్తృత అవకాశాలు లభిస్తాయి. భారతదేశంలో అధునాతన తయారీ ఆహార శుద్ధి , బయోటెక్నాలజీ, రైల్వేలు మరియు రవాణా రంగాలలో కొత్త పోలిష్ పెట్టుబడులకు బాటలు పడతాయని వెల్లడించారు. రక్షణ, అంతరిక్షం మరియు ఇంధన రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఒప్పందం కుదిరింది.

రిటర్న్ టు హైదరాబాద్..భారీ ట్రాఫిక్ జామ్

నల్గొండ,హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రజలు పెద్ద సంఖ్యలో దసరా తర్వాత హైదరాబాద్ బాట పట్టారు. చౌటుప్పల్‌లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల వల్ల వాహనాలు నెమ్మదిగా మూవ్ అవుతున్నాయి. పంతంగి టోల్‌ప్లాజా వద్ద హైదరాబాద్ వైపు 10 టోల్ బూత్‌లు తెరిచారు. దసరా సందర్భంగా 10 రోజుల్లో జాతీయ రహదారిపై 7 లక్షల వాహనాల రాకపోకలు జరిగినట్లు సమాచారం.

12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది..



హైదరాబాద్, రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించినట్టు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2-3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10-12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి. కొన్ని రాష్ట్రాలు తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం జిల్లా కలెక్టర్లకు నిధులు విడుదల చేస్తున్నారు.. కానీ ఇంతవరకు మన తెలంగాణ ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించలేదు.. తక్షణ ఆర్థిక సాయం ప్రకటించ లేదు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం లేదు.. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాల విషయంలో ఫెయిల్ అయిపోయారన్నారు. ఇయ్యాళ్ల కొండామంటే కరెంట్ లేదని రేవంత్ రెడ్డి బీద అరుపులు మాట్లాడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.

అండగా ఉండండి.. మీకు ఏం కావాలో నేను చూసుకుంటా



హైదరాబాద్,ముదిరాజ్‌లకు కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిగా అవకాశం కల్పించిందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ సీటు ఇచ్చే ఆలోచన పార్టీ చేస్తున్నట్లు మనసులోని మాట వెల్లడించారు. ఎమ్మెల్సీ సీటు అంశంపై వీసీసీతో చర్చిస్తానని తెలియజేశారు. సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డిగురువారం రవీంద్రభారతిలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, దొరల దోపిడీకి, పెత్తందారుల అన్యాయాలను ఎదురొడ్డి నిలిచిన వీరుడు సాయన్న ముదిరాజ్ అని, ఆయన జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దొరలు ఆక్రమించిన భూములను తన పోరాటంతో పేదలకు సాయన్న పంచి పెట్టారని, చరిత్ర పుటల్లో ఆయనకు ఓ పేజీ ఉండాలన్నారు. ఆయన పోరాటాన్ని ఇప్పటికీ జానపదాలుగా పాడుకుంటారని ఈ సందర్భంగా వివరించారు ముఖ్యమంత్రి.నాకు ఓపిక ఉందని, ఫాం హౌజ్‌లో పండుకోలేదన్నారు. నేను ఎప్పుడు మీ వెంటే ఉంటానన్నారు. ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చారని గుర్తు చేశారు. చంద్రబాబు హైటెక్ సిటీ కట్టారని, కేసీఆర్ రైతు భరోసా ఇస్తే దాన్ని రూ. 2000 పెంచి అందరికీ ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ తెచ్చిన పథకాల అంటే ఇంకా నాలుగు ఎక్కువ పెట్టామన్నారు. ఎన్నికలు మీరు చూసుకోవాలని, పాలన నేను చూసుకుంటానని తెలిపారు. మూడేళ్లలో ఒక్క రోజు సెలవు తీసుకోలేదని గుర్తు చేశారు. తెలంగాణ పోరాట యోధులను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని, ట్యాంక్ బండ్ వద్ద దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.కొడంగల్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ముదిరాజ్ లదేనని, గతంలో వారు చేసిన సాయం ఎప్పటికీ మరిచిపోనని తెలిపారు. జనగణనలో కులగణన చేసి వందేళ్లలో ఎవరూ చేయని పనిని ప్రజా ప్రభుత్వం చేసిందన్నారు. ఏడాదిలో కులగణన పూర్తిచేసి దేశానికే ఆదర్శంగా నిలిచామని, బీసీ ఏ లోకి మార్చాలని ముదిరాజ్‌లు కోరుతున్నారని తెలిపారు. బీసీ సామాజిక వర్గాలకు న్యాయం చేయాలన్నదే మా ప్రభుత్వం లక్ష్యమని, ఎల్‌నినో కారణంగా మార్కెట్‌లో

2 కొత్త కారిడార్లతో శంషాబాద్ రూపురేఖలు



నగరంలోకి వెళ్లే వాహనదారులకు నాణ్యమైన ప్రత్యామ్నాయ మార్గం లభిస్తుంది. రద్దీ వేళల్లో సైతం ఇబ్బంది లేని ప్రయాణ సౌకర్యాన్ని అందించడమే లక్ష్యంగా ప్రణాళికలను రూపొందించారు.రోడ్ల విస్తరణ ప్రతిపాదనలు సిద్ధమై నాలుగేళ్లు గడిచినా రకరకాల కారణాలతో నిలిచిపోయిన పనులు ఇప్పుడు వేగం పుంజుకున్నాయి. భూసేకరణ ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు లేదా క్లెయిమ్‌లు ఉంటే తెలియజేసేందుకు ఆస్తుల యజమానులకు అధికారులు 60 రోజుల సమయం ఇచ్చారు. భూమి కోల్పోతున్న యజమానులు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ల్యాండ్ అక్విజిషన్ స్పెషల్ కలెక్టర్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అక్కడ అందుబాటులో ఉన్న మ్యాప్‌లు, మాస్టర్ ప్లాన్‌లను నేరుగా పరిశీలించేందుకు వెసులుబాటు కల్పించారు. నష్టపరిహారం చెల్లింపులు, భవనాల తొలగింపు ప్రక్రియ ముగిసిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులు మొదలుకానున్నాయి. ఈ రహదారులతో ఔటర్ రింగ్ రోడ్డు అనుసంధానం మరింత బలోపేతమై సమీప కాలనీలకు చేరేందుకు ప్రయాణం సులభంగా మారుతుంది. రాబోయే కాలంలో ఈ ప్రాంతాల భూముల విలువ పెరగడంతో పాటు వ్యాపార రంగం మరింత పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. స్థానిక ప్రజలు సైతం రహదారుల వెడల్పును స్వాగతిస్తూ పనులు వేగంగా పూర్తి చేయాలని కోరుతున్నారు

హైదరాబాద్,హైదరాబాద్ నగర శివార్లలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీని తగ్గించేందుకు జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. శంషాబాద్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ముమ్మరంగా సాగుతున్న హైదరాబాద్ శివార్లలో రహదారి విస్తరణ ప్రాజెక్టు ద్వారా శంషాబాద్, రాజేంద్రనగర్ వాసులకు రాకపోకలు సులభతరం కానున్నాయి. పెండింగ్‌లో ఉన్న రెండు రహదారులను 100 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు అధికారులు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేశారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం రెండు కారిడార్ల పరిధిలో మొత్తం 23,496 చదరపు గజాల భూమిని తీసుకోవాలని నిశ్చయించారు. స్థానికంగా బహుళ అంతస్తుల భవనాలు, వాణిజ్య సముదాయాలు పెరగడంతో వాహనాల సంఖ్య విపరీతంగా పెరిగింది. పాత రోడ్లు ఇరుకుగా మారడంతో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మున్సిపల్ యంత్రాంగం రంగంలోకి దిగింది. నివాస ప్రాంతాల విస్తరణను దృష్టిలో ఉంచుకుని రాబోయే రోజుల్లో వాహనాల రద్దీకి ఇబ్బంది లేకుండా రోడ్లను సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానం మెరుగై ప్రయాణ సమయం ఆదా అవుతుంది.

ఎక్కడి నుంచి ఎక్కడిదాకా? ఈ రెండు రహదారుల స్పెషాలిటీ ఏంటి?

జీహెచ్ఎంసీ సిద్ధం చేసిన ప్రణాళికల ప్రకారం కారిడార్ 15, కారిడార్ 19 రూపంలో రెండు కొత్త దారులు అందుబాటులోకి రానున్నాయి. మొదటి ప్రాజెక్టులో భాగంగా శంషాబాద్ పరిధిలోని గొల్లపల్లి ఎన్‌హెచ్-40 జంక్షన్ నుంచి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మీదుగా పెద్ద గోల్కొండ వరకు రహదారిని వెడల్పు చేస్తారు. ఈ మార్గంలో ఎడమ వైపున ఉన్న ఖాళీ స్థలాలు, షెడ్లు, గృహాలు కలిపి మొత్తం 10,387 చదరపు గజాల భూమిని తీసుకోవాల్సి ఉంది. ఇక రెండవ ప్రాజెక్టు కింద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి బండ్లగూడ జాగీర్, కిస్మత్‌పూర్ మీదుగా చేవెళ్ల రోడ్డును కలిపే రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఈ రెండో కారిడార్ కోసం 13,108 చదరపు గజాల భూమిని అధికారులు సేకరించనున్నారు. ఈ మార్గంలో ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు, వ్యాపార కాంప్లెక్సులు అధికంగా ఉన్నందున విస్తరణ పనులు పూర్తయితే

ఎపిలో హింసకు చంద్రబాబే కారణం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య హననంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎన్నికల్లో అక్రమాలు, హింస చోటుచేసుకు ంటున్న అంశాలను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో అక్రమాలు, హింసతో పాటు సుప్రీంకోర్టు తీర్పుపై జగన్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై చర్చించా రు. ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకు ంటున్న పరిణామాలను సమీక్షించారు. జెడ్పీటిసి, ఎంపిటిసి నామినేషన్ల సమయంలోనూ హింసకు పాల్పడుతు



సంపాదకీయం

శుక్రవారం 23-10-2026

బ్రెయిన్ డ్రెయిన్ రివర్స్

డొనాల్డ్ ట్రంప్ దెబ్బకు భారత్ టెక్నాలజీ నిపుణులను మళ్లీ స్వదేశం వైపు అడుగులు వేస్తున్నారు. తాజా గణాంకాల ప్రకారం.. 2026 మొదటి తొమ్మిది నెలల్లోనే సుమారు 12,700 మంది వైట్-కాలర్ టెక్ నిపుణులు అమెరికా నుంచి భారతదేశానికి తిరిగొచ్చారు. గత కొన్ని ఏళ్లుగా పెరుగుతున్న ఈ ధోరణి పెరుగుతోంది. 2023లో 7,200, 2024లో 9,800, 2025లో 15,100 తిరిగి రాగా ఈ ఏడాది ఆల్-టైమ్ రికార్డు నమోదు చేసే దిశగా పయనిస్తోంది. స్వదేశానికి తిరిగొస్తున్న వారిలో అధికులు హైదరాబాద్, బెంగళూరు, పూణే, గుర్గావ్ వంటి ప్రధాన టెక్ నగరాల్లో ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నారు.ఈ భారీ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్‌కు కారణం హెచ్-1బి వీసా నిబంధనల్లో పెరిగిన అనిశ్చితి, గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు , అమెరికా ప్రధాన కంపెనీల్లో సాగుతున్న నిరంతర లేఆఫ్‌లు కారణమని చెబుతున్నారు. వర్క్ వీసాలు పునరుద్ధరణ కాకపోవడం , ఉద్యోగం పోయిన 60 రోజుల్లోగా కొత్త ఉద్యోగం లభించకపోవడంతో ఎంతోమంది అనివార్యంగా స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీనికి తోడు, అమెరికాలో పెరిగిన జీవన వ్యయం, పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాలు కూడా ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.భారత్‌లోని గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు , బహుళజాతి ఐటీ కంపెనీలు అమెరికా అనుభవం ఉన్న నిపుణులను ఆహ్వానిస్తున్నప్పటికీ, ఇక్కడి మార్కెట్ వారికి కొత్త సవాళ్లను విసురుతోంది. స్వదేశానికి వచ్చిన టెక్నీషియన్లు అమెరికాలో పొందిన జీతాలతో పోలిస్తే దాదాపు 65% నుంచి 75% వరకు తక్కువ వేతనాన్ని అంగీకరించాల్సి వస్తోంది. అంతేకాకుండా, ఇప్పటికే దేశీయంగా అందుబాటులో ఉన్న అనుభవజ్ఞులైన స్థానిక టెక్ నిపుణులతో వీరు తీవ్ర పోటీని ఎదుర్కోవాల్సి వస్తోంది.ఏది ఏమైనప్పటికీ, ఈ రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ భారత ఐటీ , స్టార్టప్ రంగానికి సరికొత్త శక్తినందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. గ్లోబల్ ప్రాజెక్టులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ టెక్నాలజీల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న నిపుణులు స్వదేశానికి రావడం వల్ల భారతీయ కంపెనీలకు మేధో సంపత్తి, అంతర్జాతీయ అనుభవం లభిస్తాయి. భారత్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా ఈ పరిణామం కీలకమైన మలుపుగా మారనుంప్రపంచ టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో ఆందోళన కలిగిస్తున్నాయి. కంపెనీ ఏఐ విభాగం చీఫ్ ముస్తఫా సులేమాన్ ప్రకారం రాబోయే 12 నుంచి 18 నెలల్లో అనేక వైట్ కాలర్ ఉద్యోగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పూర్తిగా ఆటోమేట్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటివరకు అధిక నైపుణ్యం అవసరమయ్యే కార్యాలయ పనులు, భవిష్యత్తులో నేరుగా ంఎ వ్యవస్థల ద్వారా నిర్వహించబడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయపరమైన సేవలు, అకౌంటింగ్, మార్కెటింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి వంటి రంగాలు భారీ మార్పులను ఎదుర్కొనే అవకాశముందని టెక్ నిపుణులు చెబుతున్నారు.సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో యంత్రాల సమస్య పరిష్కార సామర్థ్యం, కోడింగ్ వేగం, డేటా విశ్లేషణ కచ్చితత్వం మానవుల స్థాయిని దాటుతున్నాయని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అనేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ కోడ్‌లో గణనీయమైన భాగాన్ని ంఎ సహాయంతోనే రూపొందిస్తున్నారని నివేదికలు సూచిస్తున్నాయి. బిజినెస్ ఇన్‌సైడర్ కథనం ప్రకారం ంఎ వినియోగం చిన్న పనులకే పరిమితం కాకుండా, సంక్లిష్టమైన కార్పొరేట్ ప్రక్రియలను కూడా నిర్వహించే దిశగా వేగంగా విస్తరిస్తోంది. భవిష్యత్తులో కంపెనీల్లో ంఎ ఏజెంట్లు అనే స్వతంత్ర వ్యవస్థలు ప్రవేశించి, మానవ జోక్యం లేకుండానే పనులను పర్యవేక్షించడం, విశ్లేషించడం, వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం వంటి బాధ్యతలను నిర్వహించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇప్పటివరకు ంఎ అనేది ఉద్యోగులను సాయపడే ఒక సాధనంగా మాత్రమే భావించబడింది. అయితే ఇప్పుడు అది నేరుగా మానవ ఉద్యోగాల స్థానాన్ని భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తోందనే అభిప్రాయం బలపడుతోంది. ముఖ్యంగా కంప్యూటర్ ఆధారిత పనులు చేసే ఉద్యోగులపై దీని ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక ంఎ రంగంలో ఆధిపత్యం కోసం మైక్రోసాఫ్ట్ భారీ వ్యూహాలతో ముందుకు సాగుతోంది. సంస్థ తన సొంత ఫౌండేషన్ ంఎ మోడళ్ల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఒక ంఎ వ్యవస్థను రూపొందించడం, ప్రస్తుతం బ్లాగ్ రాయడం లేదా పాడ్‌కాస్ట్ రూపొందించడం ఎంత సులభమో అంత సులభంగా మారవచ్చని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. టెక్నాలజీ విప్లవం వేగంగా జరుగుతున్న ఈ సమయంలో, ఉద్యోగ రంగం కూడా పెద్ద మార్పులకు సిద్ధమవుతోంది. కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, ంఎతో కలిసి వనిచేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం భవిష్యత్తులో ఉద్యోగ భద్రతకు కీలకమవుతుందని నిపుణులు సూచిస్తున్నారు.దేశంలో వైట్ కాలర్ ఉద్యోగుల నియామకాలు పెరిగాయి. గత ఆగస్టు నెలలో బలమైన వృద్ధిని నమోదు చేసినట్లు ప్రముఖ జాబ్స్ పోర్టల్ నౌకరీ.కామ్ నివేదిక వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన అంటే గతేడాది ఆగస్టు నెలతో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టులో 14 శాతం నియామకాలు పెరిగినట్లు రిపోర్ట్ తెలిపింది. గతేడాది ఆగస్టులో జాబ్ స్పీక్ సూచీ 2664గా ఉండగా అది ఈ ఆగస్టు నాటికి 3028కి పెరిగినట్లు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నియామకాలు జోరు అందుకున్నాయని తెలిపింది.తమ ప్లాట్ ఫామ్‌లో ఉద్యోగ సెర్చ్ ఆధారంగా నెలవారీ రిపోర్టును నౌకరీ డాట్ కామ్ రూపొందించింది. ఆటో రంగంలో రికార్డ్ స్థాయిలో 19 శాతం వరకు వైట్ కాలర్ ఉద్యోగ నియామకాలు జరిగినట్లు తెలిపింది. ఆ తర్వాత హెల్త్ కేర్ రంగంలో 16 శాతం, రిటైల్ రంగంలో 15 శాతం, ఇన్సూరెన్స్ రంగంలో 12 శాతం, ఐటీ రంగాల్లో 11 శాతం మేర నియామకాలు జరిగాయని తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగం పుంజుకోవడం, నాన్- ఐటీ రంగాలు విస్తరించడమే ఉద్యోగ నియామకాలు పెరిగేందుకు కారణమని నౌకరీ నివేదిక పేర్కొంది.

ఏఐ నకిలీల...! బ్యాంకులకే టోకరా!

లాహోర్, కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో నకిలీ గుర్తింపులు సృష్టించి, అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థనే బురిడీ కొట్టించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ సైబర్ ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పాకిస్థాన్, కెనడా కేంద్రంగా సాగినట్లు భావిస్తున్న ఈ నెట్‌వర్క్‌లో ఏడుగురు ఉన్నట్లు పాకిస్థాన్ జాతీయ సైబర్ నేరాల దర్యాప్తు సంస్థ (ఎన్‌సీసీఐఏ) వెల్లడించింది. వీరిలో ముగ్గురిని పాకిస్థాన్‌లో అరెస్టు చేసినట్లు తెలిపింది. కెనడాలో నివసిస్తున్న మరో నలుగురు భారతీయులు ఈ మోసంలో సహకరించినట్లు ఆరోపించింది.అక్టోబర్ 19న లాహోర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎన్‌సీసీఐఏ అదనపు డైరెక్టర్ అతిఫ్ అమీర్ ఈ వ్యవహారాన్ని వెల్లడించారు. కొంతకాలంగా ఈ ముఠా కార్యకలాపాలపై నిఘా పెట్టినట్లు తెలిపారు. ఏఐ సాయంతో సృష్టించిన నకిలీ గుర్తింపులు డిజిటల్ బ్యాంకింగ్ ధ్రువీకరణ వ్యవస్థలను ఎలా దాటవేయగలిగాయన్న అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఆ ఏడుగురు ఎవరు?

ఎన్‌సీసీఐఏ వెల్లడించిన వివరాల ప్రకారం.. పాకిస్థాన్‌కు చెందిన సుభాన్ బట్, గుల్రేజ్ బట్, మహమ్మద్ నోమన్ ఈ ముఠాలో ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కెనడాలో నివసిస్తున్న భారతీయులుగా గుర్తించిన దీప్ సింగ్, పర్జీత్ సింగ్, హర్‌ప్రీత్ సింగ్, గుర్లీన్ సింగ్ కూడా ఇందులో భాగస్వాములుగా వ్యవహరించినట్లు సంస్థ పేర్కొంది. వీరు అసలు వ్యక్తుల గుర్తింపు సంఖ్యలు, పుట్టిన తేదీల వంటి సమాచారాన్ని సేకరించి.. వాటికి కల్పిత వివరాలను జోడించి కొత్త గుర్తింపులు సృష్టించినట్లు ఆరోపించింది. ఈ విధానాన్ని 'సింథటిక్ ఐడెంటిటీ ఫ్రాడ్'గా వ్యవహరిస్తారు. అంటే నిజమైన, నకిలీ సమాచారాన్ని కలిపి ఒక వ్యక్తి ఉన్నట్లుగా భ్రమ కల్పించడం.

ఏఐతో పాస్‌పోర్టులు.. ఆన్‌లైన్‌లో బ్యాంకు ఖాతాలు

దర్యాప్తు సంస్థ ఆరోపణల ప్రకారం.. కెనడాలో ఉన్న నలుగురు భారతీయులు ఏఐ సాయంతో నకిలీ పాస్‌పోర్టులు, ఫొటోలు సిద్ధం చేసి పాకిస్థాన్‌లోని తమ సహచరులకు పంపేవారు. వాటిని ఉపయోగించి కెనడాలోని ప్రముఖ బ్యాంకుల్లో దూరం నుంచే ఖాతాలు తెరిచేందుకు పాకిస్థాన్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు ప్రయత్నించినట్లు నమాచారం.గుర్తింపు ధ్రువీకరణ ప్రక్రియను తప్పించుకునేందుకు 'డాల్ఫిన్ యాంటీ' అనే యాంటీ-డిటెక్ట్ బ్రౌజర్‌ను ఉపయోగించినట్లు ఎన్‌సీసీఐఏ ఆరోపించింది. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా పరికరం, బ్రౌజర్‌కు సంబంధించిన కొన్ని వివరాలను దాచడం లేదా మార్చి చూపించడం సాధ్యమవుతుంది. దీంతో వేర్వేరు పరికరాల నుంచి నిర్వహిస్తున్న కార్యకలాపాలను గుర్తించడం కష్టమయ్యే అవకాశం ఉంది.

క్రెడిట్ కార్డులు వాడేసి..

నకిలీ వివరాలతో తెరిచిన ఖాతాలు పనిచేయడం ప్రారంభించిన తర్వాత.. వాటికి క్రెడిట్ కార్డులను ఆర్డర్ చేసేవారని దర్యాప్తు సంస్థ తెలిపింది. కెనడాలో ఉన్న సహచరులకు కార్డులు చేరిన తర్వాత వాటి క్రెడిట్ పరిమితులను పూర్తిగా వినియోగించి, ఆపై వాటిని పడేసేవారని ఆరోపించింది.తర్వాత బ్యాంకులు తమకు జరిగిన నష్టాలను పరిశీలించే క్రమంలో ఆ ఖాతాలు నకిలీ గుర్తింపులతో తెరిచినవని గుర్తించినట్లు ఎన్‌సీసీఐఏ వెల్లడించింది. అయితే, ఏయే కెనడియన్ బ్యాంకులు ఈ మోసానికి గురయ్యాయి? మొత్తం ఎంత నష్టం వాటిల్లింది?



అనే వివరాలను పాకిస్థాన్ అధికారులు బహిరంగంగా వెల్లడించలేదు.

లాహోర్‌లో దాడులు.. పరికరాల స్వాధీనం

అక్టోబర్ 19న జరిగిన విలేకరుల సమావేశంలో నకిలీ కెనడియన్ గుర్తింపు పత్రాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలకు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేసినట్లు అమీర్ తెలిపారు. వారి వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు, నాలుగు ల్యాప్‌టాప్‌లు, నకిలీవిగా అనుమానిస్తున్న కెనడియన్ పాస్‌పోర్టుల ముద్రిత ప్రతులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.లాహోర్‌లో ఎన్‌సీసీఐఏ చేపట్టిన నాలుగు వేర్వేరు ఆపరేషన్లలో మొత్తం పది మందిని వివిధ సైబర్ నేరాల ఆరోపణలపై అరెస్టు చేసినట్లు పాకిస్థాన్ పత్రిక 'డాన్' పేర్కొంది. అయితే, ఏడుగురికి సంబంధించిన కేసులో కెనడాలో ఉన్న నలుగురు అనుమానితులను అక్కడి అధికారులు అరెస్టు చేశారా? వారిపై కేసులు నమోదు చేశారా? అన్నది ఇంకా స్పష్టతకు రాలేదు. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలిస్తూ.. ఈ నెట్‌వర్క్ పరిధి ఎంత? ఇంకా ఎవరెవరు ఇందులో భాగస్వాములుగా ఉన్నారు? అన్న విషయాలను దర్యాప్తు అధికారులు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

భారత్‌లోనూ ఏఐ మోసాల కలకలం

ఏఐ ఆధారిత ఆర్థిక మోసాలు భారత్‌లోనూ సవాలుగా మారుతున్నాయి. డీప్‌ఫేక్ వీడియోలు, నకిలీ గుర్తింపు పత్రాలతో బ్యాంకింగ్ ధ్రువీకరణ వ్యవస్థలను తప్పించుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. 2026 మేలో అహ్మదాబాద్‌లో ఓ ముఠా ఏఐతో రూపొందించిన వీడియోలను ఉపయోగించి ఆధార్ ధ్రువీకరణను తప్పించుకుని, బ్యాంకు ఖాతాలు తెరిచి, మోసపూరిత రుణాలు పొందినట్లు ఆరోపణలు వచ్చాయి. మరో ఘటనలో ముంబైకి చెందిన ఓ కంపెనీ డైరెక్టర్ గొంతును క్లోన్ చేసి, పలు బ్యాంకు ఖాతాల ద్వారా రూ.10 కోట్లను మళ్లించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న ఐదుగురిని జూన్‌లో ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న కొద్దీ గుర్తింపు ధ్రువీకరణ వ్యవస్థల భద్రత మరింత కీలకంగా మారుతోంది. నిజమైన వ్యక్తుల సమాచారాన్ని కల్పిత వివరాలతో కలిపి నకిలీ గుర్తింపులు సృష్టించే విధానాలు బ్యాంకులకు కొత్త సవాళ్లను విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏఐ ఆధారిత మోసాలను గుర్తించే సాంకేతికతను బలోపేతం చేయడం, దేశాల మధ్య దర్యాప్తు సహకారాన్ని పెంచడం అవసరమవుతోంది.

ఇక చక్కెర మహా చేదు..! ఉత్పత్తికి తీరని దెబ్బ!



ముంబై ,అస్తవ్యస్త వర్షాలు.. కరువు పరిస్థితుల ఛాయలు.. వెరసి మహారాష్ట్ర చక్కెర పరిశ్రమపై ప్రభావం పడుతోంది. ఈ సీజన్‌లో రాష్ట్రంలో చక్కెర ఉత్పత్తి దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల మేర తగ్గే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి. చెరకు లభ్యత తగ్గడంతో క్రషింగ్ కార్యకలాపాలు మందగించనున్నాయి. మరోవైపు, ఇథనాల్ ఉత్పత్తి సైతం సుమారు 30 శాతం తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో చక్కెర కర్మాగారాల ఆదాయాలు, ఇథనాల్ తయారీపై పెట్టిన పెట్టుబడుల రాబడిపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

99 లక్షల నుంచి 90 లక్షల టన్నులకు..

మహారాష్ట్ర చక్కెర కమిషనర్ డాక్టర్ సంజయ్ కొల్టే వెల్లడించిన వివరాల ప్రకారం.. గత సీజన్‌లో రాష్ట్రంలో 99 లక్షల మెట్రిక్ టన్నుల చక్కెర ఉత్పత్తి కాగా.. ఈసారి అది 89 నుంచి 90 లక్షల టన్నుల మధ్య ఉండొచ్చని అంచనా. వర్షపాతం తీరులో వచ్చిన మార్పులు, కరువు తరహా పరిస్థితులు చెరకు ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా చక్కెర తయారీకి అవసరమైన ముడిసరుకు లభ్యత తగ్గనుంది.

క్రషింగ్ సీజన్ కూడా కుదింపు

వ్యవసాయ శాఖ, నిపుణుల కమిటీ అంచనాల ప్రకారం.. మహారాష్ట్రలో ఈ సీజన్‌లో చెరకు క్రషింగ్ 1,045 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి సుమారు 900 లక్షల టన్నులకు పడిపోవచ్చని భావిస్తున్నారు. చెరకు తక్కువగా అందుబాటులో ఉండటంతో కర్మాగారాలు క్రషింగ్ నిర్వహించే రోజుల సంఖ్య కూడా తగ్గనుంది.గత సీజన్‌లో సగటున 104 రోజులపాటు కొనసాగిన క్రషింగ్ కార్యకలాపాలు.. ఈసారి దాదాపు 90 రోజులకే పరిమితమయ్యే అవకాశముంది. దీంతో చక్కెర కర్మాగారాల ఉత్పత్తి సామర్థ్యం వినియోగం, ఆదాయాలపై ప్రభావం పడనుంది.గత సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 210 చక్కెర కర్మాగారాలు క్రషింగ్ నిర్వహించాయి. రానున్న సీజన్ కోసం ఇప్పటివరకు 103 కర్మాగారాలకు లైసెన్సులు మంజూరయ్యాయి. మరో 109 కర్మాగారాలకు అనుమతులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతోంది.

ఇథనాల్ తయారీకీ కష్టాలే!

చక్కెరతోపాటు ఇథనాల్ ఉత్పత్తి కూడా ఈసారి సవాళ్లను ఎదుర్కోనుంది. మహారాష్ట్రలోని చక్కెర కర్మాగారాలు ఇథనాల్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు భారీగా పెట్టుబడులు పెట్టాయి. రాష్ట్రంలో ఇథనాల్ ఉత్పత్తి స్థాపిత సామర్థ్యం సుమారు 296 కోట్ల లీటర్లుగా అంచనా.వాస్తవ ఉత్పత్తి, విక్రయాలు ముడిసరుకు లభ్యతతోపాటు కేంద్ర ప్రభుత్వ విధానాలు, చమురు మార్కెటింగ్ సంస్థల డిమాండ్‌పై ఆధారపడి ఉంటాయి. దేశవ్యాప్తంగా చమురు మార్కెటింగ్ సంస్థలకు ఏటా సుమారు 1,100 కోట్ల లీటర్ల ఇథనాల్ అవసరమవుతుండగా.. ఇందులో మహారాష్ట్ర వాటా దాదాపు 100 నుంచి 120 కోట్ల లీటర్లు.

కేంద్ర విధానాల ప్రభావం

ప్రతి సంవత్సరం చక్కెరలో సుమారు 9 శాతాన్ని ఇథనాల్ తయారీకి మళ్లిస్తుంటారు. అయితే, చెరకు రసం, సిరప్, బీ-హెవీ మొలాసిస్ నుంచి తయారయ్యే ఇథనాల్ కొనుగోళ్లపై కేంద్రం అమలు చేస్తున్న ప్రస్తుత విధాన పరిమితులు తయారీదారులకు ప్రత్యామ్నాయాలను తగ్గించే అవకాశముంది.కర్మాగారాలు సీ-హెవీ మొలాసిస్, ధాన్యం ఆధారిత ఇథనాల్ తయారీపై మరింతగా ఆధారపడాల్సి రావచ్చు. ఒకవైపు చెరకు లభ్యత తగ్గడం.. మరోవైపు కొనుగోళ్ల విధాన పరిమితులు అమల్లో ఉండటంతో డిస్టిలరీల ఏర్పాటుకు చేసిన పెట్టుబడులపై ఆశించిన రాబడి వస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

21 కర్మాగారాలు రూ.119 కోట్ల బకాయిలు

చెరకు ఉత్పత్తి, చక్కెర తయారీ తగ్గుదలపై ఆందోళనలు కొనసాగుతుండగా.. రైతులకు చెల్లించాల్సిన బకాయిల అంశం కూడా తెరపైకి వచ్చింది. గత సీజన్‌లో క్రషింగ్ నిర్వహించిన 210 కర్మాగారాల్లో 99.71 శాతం రైతులకు చెల్లించాల్సిన న్యాయమైన, లాభదాయక ధర (ఎఫ్ఆర్‌పీ) బకాయిలను చెల్లించినట్లు చక్కెర కమిషనర్ సంజయ్ కొల్టే తెలిపారు. మరో 21 కర్మాగారాలు రైతులకు మొత్తం రూ.119 కోట్ల మేర బకాయి ఉన్నట్లు వెల్లడించారు. వీటిలో 12 నుంచి 13 కర్మాగారాలు అక్టోబర్ 31లోగా బకాయిలు చెల్లించేందుకు రైతులతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మిగిలిన కర్మాగారాలు గడువులోగా చెల్లింపులు చేయకపోతే శిక్షాత్మక చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

రాజు శెట్టి డిమాండ్లపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం

కొల్హాపూర్‌లో స్వాభిమాని శేత్కారీ సంఘటన్ అధినేత రాజు శెట్టి నేతృత్వంలో జరిగిన నిరసన సందర్భంగా రైతులు లేవనెత్తిన డిమాండ్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో సమావేశాలు నిర్వహించినట్లు కొల్టే తెలిపారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.చెరకు దిగుబడుల తగ్గుదల, క్రషింగ్ సీజన్ కుదింపు, ఇథనాల్ తయారీపై విధానపరమైన పరిమితులు.. ఇలా పలు సవాళ్లను మహారాష్ట్ర చక్కెర పరిశ్రమ ఒకేసారి ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులు రైతుల ఆదాయాలు, కర్మాగారాల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది రానున్న సీజన్‌లో స్పష్టమవనుంది.

వేడెక్కిన రాజకీయం..

విజయవాడ ,విజయవాడ మేయర్ సీటు కేర్‌ఫ్‌గా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం సాగింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగడం వెనుక టీడీపీ కుట్ర ఉందని విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలపై టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే ం2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారాం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. విజయసాయి రెడ్డి కావాలనే టీడీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీంతో విజయవాడ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనుసన్నల్లోనే ఏబీవీ వెంకటేశ్వరరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రాధాను జనసేన పార్టీలోకి పంపించి.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఏబీవీని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలపడం చంద్రబాబు మార్కు దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనమని విజయసాయి రెడ్డి అన్నారు. ఏబీవీకి వామపక్షాలు మద్దతు తెలుపుతుండటంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వైసీపీలు అన్ని ఒక్కటేనని, కలసి రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. 'జగన్ నెవర్ అగైన్' అని శపథం చేసిన ఏబీవీ ఉద్దేశపూర్వకంగానే రెడ్డి పారిశ్రామికవేత్తలను

రబీ సాగుపై నీలినీడలు..!

హైదరాబాద్ ,ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి.ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇందులో వరి విస్తీర్ణం 57 లక్షల ఎకరాలకు పరిమితమైంది. ప్రభుత్వం ఆరుతడి పంటలు వేయాలని ముందే హెచ్చరించింది. అయినా రైతులు బోరుబావుల మీద ఆశలతో పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు చేతికి వచ్చే దశలో నీరు అందక పంటలు ఎండుముఖం పట్టాయి. రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి పంటలను కాపాడుకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.యాసంగి సీజన్ రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతాంగానికి అతిపెద్ద సవాలుగా మారుతోంది. ఎల్ నినో ఎఫెక్ట్ వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీనికి తోడు వేసవి కాలం కూడా తోడైతే పరిస్థితి మరింత దిగజారిపోతుంది. రబీ సాగు పూర్తిగా బోరుబావుల మీదనే ఆధారపడి ఉంటుంది. భూగర్భ జలాలు పడిపోవడం వల్ల బోర్లు సరిగ్గా పనిచేయడం లేదు. విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించారు. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయాలని చెప్పారు. ఓపెన్ మార్కెట్లో కొందామన్నా కరెంటు దొరకని పరిస్థితి ఏర్పడింది. పరోక్షంగా కోతలు తప్పవనే సంకేతాలు రావడంతో అన్నదాతల్లో ఆందోళన పెరిగింది. గత యాసంగితో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం భారీగా తగ్గే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రబీలో 50 లేదా 60 లక్షల ఎకరాలకు మించి సాగు జరిగే అవకాశం కనిపించడం లేదు.ప్రస్తుత పరిస్థితుల్లో రబీ సాగు క్రాప్ హాలీడే వైపు వెళ్తుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఖరీఫ్‌లో పంటలు వేసి ఆర్థికంగా నష్టపోయిన రైతులు అప్పులపాలయ్యారు. ఇప్పుడు మళ్లీ యాసంగిలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరి దగ్గరా డబ్బులు లేవు. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ప్రైవేట్ అప్పులు చేస్తే వడ్డీలు కట్టలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో స్వచ్ఛందంగా క్రాప్ హాలీడే ప్రకటించాలా లేక ప్రభుత్వం చెప్పినట్లు ఆరుతడి పంటలు వేయాలా అని ఆలోచిస్తున్నారు. కూరగాయలు పండించినా మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర దొరుకుతుందనే నమ్మకం లేదు. మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం రైతులను మరింత కలవరపెడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త ప్రణాళికలు రచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. అధికారులు మాత్రం కేవలం వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని పదే పదే సూచిస్తున్నారు. కానీ రైతులు మాత్రం పెట్టుబడి భద్రత లేక వెనుకంజ వేస్తున్నారు.సాగునీటి సమస్యతో పాటు రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చనుంది. రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీరు సరిపోతుందా లేదా అనే సందేహం అధికారుల్లో నెలకొంది. గ్రామాలకు, పట్టణాలకు తా

కాంగ్రెస్‌కు ప్రతిష్మాత్మకంగా మారిన ఎమ్మెల్సీ పోరు

హైదరాబాద్,తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఇప్పుడు ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి సమన్వయంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా 77 మంది సమన్వయకర్తలను నియమించింది. టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు బాధ్యతలను అప్పగించారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధిష్ఠానం.. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేసింది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానం నుంచి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానం నుంచి రామరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ బరిలోకి దింపుతోంది.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ఓటర్ల జాబితాలో అర్హులైన పట్టభద్రుల పేర్ల నమోదుపై ప్రధానంగా దృష్టి సారించింది. పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నాయకత్వం సూచించింది.రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల సన్నద్ధతను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి 43 మందిని, వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గానికి 34 మందిని సమన్వయకర్తలుగా నియమించింది. ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో వారికి బాధ్యతలు అప్పగించగా, ఇతర ప్రాంతాల్లో ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలకు బాధ్యతలు కేటాయించారు.కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల తిరుపతి రెడ్డికి అప్పగించడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. నియోజకవర్గాల వారీగా నేతలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పీసీసీ నాయకత్వం స్పష్టం చేసింది.మరోవైపు, ఢిల్లీలోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. రెండు స్థానాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం, పీసీసీ అధ్యక్షుడు నేతలకు సూచించినట్లు సమాచారం. ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికల్లో ఓటర్ల జాబితా కీలకంగా మారనుంది. తెలంగాణలోని రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటికే పాత జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా కొత్త జాబితాలో చోటు కోసం మళ్లీ దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. 2026 నవంబర్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా, డిసెంబర్ 30న తుది జాబితా ప్రకటించనున్నారు. ప్రస్తుత సభ్యుల పదవీకాలం 2027 మార్చిలో ముగియనున్న నేపథ్యంలో, వచ్చే ఏడాది మార్చిలో ద్వైవార్షిక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అయితే, పోలింగ్ తేదీలను ఎన్నికల సంఘం విడిగా ప్రకటించాల్సి ఉంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు రాజకీయంగా కీలకంగా మారాయి. అభ్యర్థుల ఎంపిక నుంచి సమన్వయకర్తల నియామకం వరకు వేగంగా అడుగులు వేస్తున్న పార్టీ.. ఇప్పుడు పట్టభద్రుల మద్దతును కూడగట్టడంపై దృష్టి సారించింది. ఓటర్ల నమోదు ప్రక్రియను ఎంత సమర్థంగా నిర్వహిస్తారు? క్షేత్రస్థాయిలో నేతలంతా ఎంత సమన్వయంతో పనిచే స్తారు? అన్న అంశాలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

పంటల మార్పిడి సాధ్యమేనా

నిజామాబాద్,తెలంగాణలో రబీ వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లు ఎదురయ్యేలా ఉన్నాయి. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం నాలుగు రెట్లకు పైగా పెరగడంతో.. ఇప్పుడు పంటల మార్పిడి అంత సులభం కాదని నిపుణులు అంటున్నారు. సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు భరోసా, రైతుల ప్రాధాన్యం వెరసి వరి తెలంగాణలో ప్రధాన రబీ పంటగా స్థిరపడిందని చెబుతున్నారు.అయితే, రానున్న కాలంలో నీటి లభ్యతపై ఆందోళనలు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం వంటి అంశాలు ప్రభుత్వం పంటల మార్పిడిపై దృష్టి సారించేలా చేస్తున్నాయి.కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. 2023?24 రబీ సీజన్‌లో తెలంగాణలో 52.02 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ప్రధాన రబీ వరి సాగు రాష్ట్రాల మొత్తం విస్తీర్ణంలో ఇది 51.38 శాతంగా ఉంది. ఈ జాబితాలో తమిళనాడు 29.13 లక్షల ఎకరాలతో, ఆంధ్రప్రదేశ్ 14.16 లక్షల ఎకరాలతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. కేరళలో 1.78 లక్షల ఎకరాలు, ఇతర రాష్ట్రాల్లో కలిపి మరో 4.15 లక్షల ఎకరాల్లో రబీ వరి సాగైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం పెరిగిన తీరు ఈ మార్పును మరింత స్పష్టం చేస్తోంది. 2014?15లో తెలంగాణలో 12.23 లక్షల ఎకరాల్లో మాత్రమే రబీ వరి సాగు కాగా.. 2023?24 నాటికి ఆ విస్తీర్ణం 52.16 లక్షల ఎకరాలకు చేరింది. సాగునీటి సౌకర్యాలు మెరుగుపడటం, వరి సాగుపై రైతులకు ఉన్న అనుభవం, ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే భరోసా ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. వరి సాగుతో రైతులకు మార్కెట్‌పై కొంత స్పష్టత ఉండటం కూడా ఇతర పంటల వైపు మళ్లేందుకు వెనుకంజ వేయడానికి కారణమవుతోంది.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి 4 నాటికి రాష్ట్రంలో 57.32 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గత ఏడాది ఇదే సమయానికి నమోదైన 55.36 లక్షల ఎకరాలతో పోలిస్తే ఇది 3.5 శాతం అధికం. రబీ సాగును తగ్గించాలని ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ.. రైతుల స్థాయిలో వరి పంటపై ఆధారపడటం ఇంకా కొనసాగుతోందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.రైతులు పప్పుధాన్యాలు, నూనెగింజలు, తక్కువ నీటితో పండే ఇతర పంటలను పరిశీలించాలని రైతు కమిషన్ సభ్యుడు ఎస్. అన్వేష్ రెడ్డి సూచించారు. అయితే.. పంట మార్పిడి విజయవంతం కావాలంటే రైతులకు సూచనలు ఇవ్వడమే సరిపోదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యామ్నాయ పంటలకు గిట్టుబాటు ధరలు, స్థిరమైన కొనుగోలు వ్యవస్థ, నాణ్యమైన విత్తనాల లభ్యత, మార్కెట్‌పై భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. నీటి వనరుల పరిరక్షణతో పాటు రైతుల ఆదాయానికి భంగం కలగకుండా పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం కీలకమని అంటున్నారు.

ఐరోపా నయా వ్యూహం...కంపెనీలకు డ్రోన్లను కూల్చే అధికారం

పారిస్ ,యుద్ధం సరిహద్దులకే పరిమితం కావడం లేదు. ఆకాశంలో చక్కర్లు కొట్టే చిన్నచిన్న డ్రోన్లు సైతం దేశాల విద్యుత్ వ్యవస్థలను, రవాణా నెట్‌వర్క్‌లను, కీలక మౌలిక వసతులను దెబ్బతీసే ప్రమాదం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో యూరప్ దేశాలు తమ రక్షణ వ్యూహాలను మార్చుకుంటున్నాయి. ఇప్పటివరకు ప్రభుత్వాలు, సైన్యం, పోలీసుల పరిధిలోనే ఉన్న డ్రోన్లను గుర్తించడం, వాటి సంకేతాలను అడ్డుకోవడం, అవసరమైతే కూల్చివేయడం వంటి అధికారాలను కీలక మౌలిక వసతులను నిర్వహించే ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు కూడా అప్పగించే అంశాన్ని పరిశీలిస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన 2022 నుంచి యూరప్‌లో డ్రోన్ల చొరబాట్లు, హైబ్రిడ్ దాడులపై ఆందోళనలు పెరగడంతో ఈ మార్పు ప్రాధాన్యం సంతరించుకుంది.

విద్యుత్ వ్యవస్థలే లక్ష్యంగా..?

ఫ్రాన్స్ రాజధాని పారిస్‌కు దక్షిణాన ఉన్న బ్రెటిగ్నీ-సుర్-ఓర్జ్ మాజీ విమాన పరీక్షా కేంద్రంలో డ్రోన్లను గుర్తించి, వాటిని నిర్వీర్యం చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని పరీక్షిస్తున్నారు. ఎలక్ట్రానిక్ జామర్లు, శత్రు డ్రోన్లను అడ్డుకునే ఇంటర్‌సెప్టర్ డ్రోన్ల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నారు. ఈ సాంకేతికతను కొనుగోలు చేయాలనే ఆసక్తి ప్రభుత్వాలు, పోలీసు, సైనిక విభాగాలకే పరిమితం కావడం లేదు. విద్యుత్ సంస్థలు, రైల్వేలు, ఇతర కీలక మౌలిక వసతుల నిర్వాహకులు సైతం తమ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు.రష్యా దాడుల కారణంగా ఉక్రెయిన్‌లో పలుమార్లు విద్యుత్ సరఫరా దెబ్బతిన్న నేపథ్యంలో.. యూరప్‌లోనూ ఇలాంటి పరిస్థితులు తలెత్తవచ్చన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ శీతాకాలంలో హైబ్రిడ్ దాడుల కారణంగా తాపన వ్యవస్థలకు అంతరాయం కలగడం కేవలం ఊహ మాత్రమే కాదని, ఆచరణలోనూ అలాంటి ప్రమాదం పెరుగుతోందని యూరప్ ఇంధన సంస్థల సమాఖ్య యూరెలెక్ట్రిక్ ప్రధాన కార్యదర్శి క్రిస్టియన్ రూబీ రాయిటర్స్‌కు తెలిపారు.

ఫ్రాన్స్ ముందడుగు.. 2027 లక్ష్యం

కీలక మౌలిక వసతుల రక్షణలో ఫ్రాన్స్ ముందడుగు వేస్తోంది. ఆగస్టులో ఆ దేశ పార్లమెంటు ఆమోదించిన చట్టం ప్రకారం.. ప్రభుత్వం అనుమతించిన కీలక మౌలిక వసతుల నిర్వాహకులు, వారి తరపున పనిచేసే కాంట్రాక్టర్లు నిర్దేశిత ప్రాంతాల్లో డ్రోన్లను గుర్తించడం, వాటి సంకేతాలను జామ్ చేయడం, అవసరమైన సందర్భాల్లో కూల్చివేయడం వంటి చర్యలు చేపట్టేందుకు వీలుంటుంది. 2025 డిసెంబరులో వాయవ్య ఫ్రాన్స్‌లోని బ్రెస్ట్ సమీపంలో ఉన్న ఇల్ లాంగ్ అణు జలాంతర్గాముల స్థావరం సహా సున్నితమైన సైనిక, కీలక ప్రాంతాలపై డ్రోన్లు ఎగరడం ఈ చర్యలకు ఒక కారణంగా నిలిచింది. డ్రోన్ల వినియోగం చౌకగా, సులభంగా మారుతున్న కొద్దీ వాటి ముప్పు పెరుగుతోందని ఫ్రాన్స్ అధికారి ఒకరు వివరించారు. 2027 నాటికి అత్యంత కీలకమైనవిగా గుర్తించిన ప్రాంతాల జాబితాను విస్తరించి, వాటికి తగిన రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నది ఫ్రాన్స్ లక్ష్యం. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ ఈడీఎఫ్, రైల్వే సంస్థ ఎస్ఎన్‌సీఎఫ్ వంటి సంస్థలకు ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా ఉపయోగించగల ఆమోదిత రక్షణ వ్యవస్థల జాబితాను అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

బ్రెటిగ్నీ కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల్లో ఇప్పటివరకు మూడు సిస్టమ్స్ ఇంటిగ్రేటర్లను, 17 డ్రోన్ నిరోధక వ్యవస్థలను గుర్తించినట్లు సిస్టమాటిక్ పారిస్-రీజియన్ సంస్థ తెలిపింది. ఈ వ్యవస్థల సామర్థ్యాన్ని అంచనా వేస్తూ, వాటి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసే పనులు కొనసాగుతున్నాయి.

జర్మనీ, ఆస్ట్రియాలోనూ కదలిక

డ్రోన్ల ముప్పు ఎంత విస్తరించిందో జర్మనీలోని లీప్‌జిగ్/హాలే విమానాశ్రయం సమీపంలో ఆగస్టులో పేలుడు పదార్థాలు కలిగిన డ్రోన్ కనిపించిన ఘటన స్పష్టం చేసింది. ఉక్రెయిన్ కార్గో విమానం సమీపంలో ఈ డ్రోన్‌ను గుర్తించినట్లు సమాచారం. ఈ ఘటన వెనుక రష్యా ఉందని జర్మనీ ఆరోపించగా.. మాస్కో ఆ ఆరోపణను ఖండించింది. డ్రోన్లతో దాడులు జరిగితే దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న విద్యుత్ కేంద్రాలు, ఇతర కీలక వ్యవస్థలను ప్రభుత్వాలు సకాలంలో రక్షించగలవా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తక్కువ ఖర్చుతో తయారయ్యే డ్రోన్లు కలిగించే నష్టం మాత్రం భారీగా ఉండొచ్చు. ప్రస్తుతం డ్రోన్లను అడ్డుకునే చర్యలు ప్రధానంగా పోలీసుల పరిధిలోనే ఉన్న జర్మనీలో.. కీలక మౌలిక వసతుల నిర్వాహకులు, ఇతర సంస్థలను ఈ ప్రక్రియలో చట్టబద్ధంగా ఎలా భాగస్వాములను చేయాలన్న అంశాన్ని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమీక్షిస్తోంది.ఆస్ట్రియా కూడా ఇదే తరహా అధికారాలను కీలక మౌలిక వసతుల నిర్వాహకులకు కల్పించే ప్రణాళికలను సెప్టెంబరులో ప్రకటించింది. ప్రతి ప్రాంతాన్ని ప్రభుత్వమే స్వయంగా రక్షించడం సాధ్యం కాదని ఆ దేశ రక్షణ మంత్రి క్లాడియా టానర్ పేర్కొన్నారు.

పోలాండ్‌లో ఇప్పటికే ప్రత్యేక చర్యలు

ఈ విషయంలో పోలాండ్ మరింత ముందుకెళ్లింది. అక్కడ కీలక ఇంధన మౌలిక వసతుల చుట్టూ డ్రోన్లకు నిషేధిత ప్రాంతాలను ఏర్పాటు చేశారు. డ్రోన్ల నిరోధక వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురావడంతోపాటు సైన్యం, పోలీసులతో కలిసి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.నిర్దేశిత ప్రాంతాల్లోకి ప్రవేశించే డ్రోన్లను ధ్వంసం చేయడం, నిర్వీర్యం చేయడం లేదా వాటిపై నియంత్రణ సాధించడం కోసం కొన్ని భద్రతా విభాగాలకు అనుమతులు ఇచ్చారు. అయినప్పటికీ, డ్రోన్‌ను కూల్చే క్రమంలో కింద ఉన్న ప్రజలకు గాయాలైతే లేదా ఆస్తులకు నష్టం వాటిల్లితే బాధ్యత ఎవరిదన్న విషయంలో మరింత స్పష్టత అవసరమని తూర్పు నాటో ప్రాంతంలోని ఇంధన ప్రసార సంస్థలకు చెందిన వర్గాలు పేర్కొన్నాయి.



దాడిని అడ్డుకోవడమా.. నష్టం నుంచి కోలుకోవడమా?

ఇప్పటివరకు యూరప్‌లోని అనేక విద్యుత్ సంస్థలు దాడులను పూర్తిగా అడ్డుకోవడం కంటే.. దాడుల వల్ల దెబ్బతిన్న వ్యవస్థలను త్వరగా పునరుద్ధరించడంపైనే దృష్టి పెట్టాయి. అయితే, డ్రోన్ల ముప్పు పెరుగుతుండటంతో ఆ వ్యూహాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.జర్మనీ ఇంధన సంస్థ ఈ.ఆన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ లియోన్‌హార్డ్ బిర్న్‌బామ్ సెప్టెంబరులో మాట్లాడుతూ.. ప్రతి దాడినీ అడ్డుకోగలమని భావించడం కంటే, కొన్ని దాడులు విజయవంతమయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలని వ్యాఖ్యానించారు. జర్మనీలో తమ సంస్థ సుమారు 2,720 సబ్‌స్టేషన్లను నిర్వహిస్తోందని తెలిపారు.బాల్టిక్ దేశాలు, పోలాండ్ కూడా తమ రక్షణను బలోపేతం చేసుకుంటున్నాయి. రష్యా సరిహద్దు సమీపంలో లిథువేనియా పటిష్ఠ రక్షణతో కూడిన సబ్‌స్టేషన్‌ను నిర్మిస్తోంది. కీలక విద్యుత్ గ్రిడ్ పరికరాల కోసం రక్షణ బంకర్లు, డ్రోన్ నిరోధక వలలు, అత్యవసర నిల్వలను ఏర్పాటు చేసే ప్రణాళికలు అమలవుతున్నాయి.పోలాండ్ ప్రభుత్వ రంగ విద్యుత్ ప్రసార సంస్థ పీఎస్ఈ తన సుమారు 16,500 కిలోమీటర్ల అధిక వోల్టేజీ నెట్‌వర్క్‌లోని కొన్ని ప్రాంతాలను హెలికాప్టర్లతో పర్యవేక్షిస్తోంది. స్వీడన్‌తో అనుసంధానమైన సముద్రగర్భ విద్యుత్ లింక్ రక్షణకు మరింత సామర్థ్యం కలిగిన విమానాలను సిద్ధం చేస్తోంది.పెద్ద ట్రాన్స్‌ఫార్మర్ల వంటి పరికరాలను మార్చాలంటే ఏళ్ల సమయం పట్టవచ్చు. మరమ్మతులు పూర్తయినా కొన్ని మౌలిక వసతులు నెలల తరబడి సేవలకు దూరమయ్యే ప్రమాదం ఉంది. అందుకే దాడుల అనంతరం పునరుద్ధరణతోపాటు ముందస్తు నిరోధక చర్యలకూ ప్రాధాన్యం పెరుగుతోంది.

అధికారాల బదలాయింపుపై భిన్నాభిప్రాయాలు

అయితే, అన్ని దేశాల్లోనూ ప్రైవేటు సంస్థలకు డ్రోన్లను కూల్చే అధికారం ఇవ్వాలన్న ప్రతిపాదనకు ఏకాభిప్రాయం లేదు. ఫిన్లాండ్ జాతీయ విద్యుత్ గ్రిడ్ సంస్థ ఫింగ్రిడ్ అధిపతి ఆస్టా సిహ్వోనెన్-పుంకా అభిప్రాయం ప్రకారం.. కీలక మౌలిక వసతుల చుట్టూ భద్రతా ముప్పులను ఎదుర్కొనే బాధ్యత ప్రభుత్వ అధికారులు, సాయుధ దళాల వద్దే ఉండాలి.ఇంధన సంస్థలకు ఇలాంటి అధి కారాలు ఇవ్వడం చాలా పెద్ద మార్పు అవుతుందని, దానిపై జాగ్రత్తగా చట్టప రమైన పరిశీలన అవసరమని ఆమె పేర్కొన్నారు. ఫిన్లాండ్ ఇంధన సంస్థ ఫోర్టమ్ భద్రతా విభాగాధిపతి జారి స్టేనియస్ కూడా విద్యుత్ ఉత్పత్తిపై సంస్థలు దృష్టి పెట్టాలని,భద్రతా ముప్పులను పోలీసులు, సైన్యం ఎదుర్కోవాలని అభిప్రాయపడ్డారు.

సాంకేతికత సిద్ధం.. చట్టాలే అడ్డంకి!

డ్రోన్లను గుర్తించి, వాటి స్వభావాన్ని అంచనా వేసి, అవసరమైన ప్రతిచర్య చేపట్టే సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రతి ప్రాంతంలోనూ ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బందిని నియమించడం సాధ్యం కానందున.. అనేక వ్యవస్థలు ఆటోమేషన్ వైపు అడుగులు వేస్తున్నాయి. ఆధునిక డ్రోన్ నిరోధక వ్యవస్థల్లో సెన్సర్లు, కమాండ్-అండ్-కంట్రోల్ సాఫ్ట్‌వేర్, ప్రతిచర్య వ్యవస్థలు సమన్వయంతో పనిచేస్తాయి. ముప్పును గుర్తించిన కొన్ని సెకన్లలోనే దాని స్వభావాన్ని నిర్ధారించి చర్య చేపట్టేలా వీటిని రూపొందిస్తున్నారు. డ్రోన్‌ను కూల్చేందుకు ఎవరు అనుమతివ్వాలి? ఆ చర్య వల్ల ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరిగితే బాధ్యత ఎవరు వహించాలి? అనే అంశాల్లో స్పష్టత లేకపోవడం వల్ల పెట్టుబడులు, కొనుగోళ్ల ప్రక్రియ మందగిస్తోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.ఫ్రాన్స్‌లో కీలక మౌలిక వసతుల వద్ద పనిచేసే భద్రతా సిబ్బంది ముప్పును గుర్తించి, ఒక బటన్ నొక్కగానే ఆటోమేటెడ్ ప్రతిచర్యను ప్రారంభించగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఉంది. ప్రతి ప్రాంతంలో సైనిక ప్రమాణాల వ్యవస్థలను నిర్వహించగల నిపుణులను నియమించడం వాస్తవికం కాదని ఫ్రాన్స్ అధికారి పేర్కొన్నారు.జర్మనీ రక్షణ రంగ సంస్థ రైన్‌మెటాల్

రాజీ ఈజీ కాదు.. హోర్మూజ్‌పై పంతం..



వాషింగ్టన్/టెహ్రాన్, హోర్మూజ్ జలసంధి కేంద్రంగా అమెరికా-ఇరాన్ మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. వాణిజ్య నౌకలపై దాడులు నిలిపివేసే వరకు ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడిని కొనసాగిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదుర్చుకోవడం అత్యంత కష్టమైన వ్యవహారమని వ్యాఖ్యానించారు. మరోవైపు, అమెరికా తమ షరతులకు అంగీకరించేంత వరకు హోర్మూజ్ జలసంధిని తెరిచే ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తేల్చిచెప్పారు. పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అవసరమైతే ఇరాన్‌పై మరిన్ని సైనిక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ హెచ్చరించారు.

ఆర్థిక ఒత్తిడి ఆగదు!

హోర్మూజ్ జలసంధి గుండా వెళ్లే వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తున్నంత కాలం ఆ దేశంపై ఒత్తిడి తగ్గించబోమన్నది అమెరికా వైఖరిగా కనిపిస్తోంది. వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య ఒప్పందం కుదరడం అంత సులభం కాదని రూబియో పేర్కొన్నారు. వాణిజ్య నౌకలపై దాడులను నిలిపివేయడంతోపాటు అణ్వాయుధాల విషయంలోనూ ఇరాన్ తమ డిమాండ్లకు అనుగుణంగా వ్యవహరించాలని అమెరికా కోరుతోంది.

మా షరతులకు తలొగ్గాల్సిందే!

అమెరికా ఒత్తిడికి ఇరాన్ సైతం వెనక్కి తగ్గడం లేదు. తమ షరతులకు వాషింగ్టన్ అంగీకరించేంత వరకు హోర్మూజ్ జలసంధి పూర్తిస్థాయిలో తెరుచుకోదని అరాగ్చీ స్పష్టం చేశారు. పాకిస్థాన్, ఖతార్ ద్వారా పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. దౌత్య మార్గాల్లో పరిష్కారానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ.. కీలక అంశాలపై ఇరు దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరాల్సి ఉంది.

సైనిక చర్యలకూ సిద్ధమే!

దౌత్య చర్చలతోపాటు సైనికపరమైన ఒత్తిడిని కూడా కొనసాగించేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఇరాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధం దక్కకుండా చూడటమే తమ లక్ష్యమని రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ స్పష్టం చేశారు. అవసరమైతే మరిన్ని సైనిక చర్యలు చేపట్టే అవకాశాన్ని తోసిపుచ్చలేదు. దీంతో చర్చల ద్వారా సమస్య పరిష్కారమవుతుందా? లేక మరోసారి ఉద్రిక్తతలు పెరుగుతాయా? అన్న ఉత్కంఠ నెలకొంది.

ప్రపంచ చమురు సరఫరాపై ప్రభావం

ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హోర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు అంతర్జాతీయ ఇంధన మార్కెట్లపైనా ప్రభావం చూపే అవకాశముంది. ఈ మార్గంలో నౌకల రాకపోకలకు ఆటంకాలు ఏర్పడితే చమురు సరఫరా దెబ్బతినడంతోపాటు ధరలపై ఒత్తిడి పెరగవచ్చు. అమెరికా ఆర్థిక ఒత్తిడి, ఇరాన్ షరతులు, సైనిక చర్యల హెచ్చరికల మధ్య దౌత్య ప్రయత్నాలు ఎలాంటి ఫలితాన్నిస్తాయన్నది కీలకంగా మారింది.

నవంబర్ 1 నుంచి కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్

న్యూఢిల్లీ,భారత్‌లో మొబైల్ వినియోగదారులకు తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌ను గుర్తించడం మరింత సులభం కానుంది. 2026 నవంబర్ 1 నుంచి మొబైల్ ఫోన్లలో కాల్ చేసే వ్యక్తి పేరు కనిపించేలా కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్ వ్యవస్థను తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు అందించిన సమాచారం వెల్లడిస్తోంది. ఈ విధానం ద్వారా ఫోన్ నంబర్‌తో పాటు కాల్ చేస్తున్న వ్యక్తి పేరు కూడా స్క్రీన్‌పై కనిపిస్తుంది. దీంతో వినియోగదారులు గుర్తు తెలియని కాల్స్‌ను సులభంగా గుర్తించడంతో పాటు, మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండేందుకు అవకాశం ఉంటుంది.ప్రస్తుతం ఫోన్‌కు కాల్ వచ్చినప్పుడు సాధారణంగా ఫోన్ నంబర్ మాత్రమే కనిపిస్తుంది. ఆ నంబర్‌ను మనం కాంటాక్ట్స్‌లో సేవ్ చేసుకుంటేనే మనం పెట్టుకున్న పేరు కనిపిస్తుంది. అయితే కొత్తగా అమలు చేయనున్న అబొంఖ విధానంలో టెలికాం ఆపరేటర్ల వద్ద నమోదైన చందాదారుల వివరాల ఆధారంగా కాల్ చేస్తున్న వ్యక్తి పేరు కూడా కనిపిస్తుంది.ఈ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర టెలికమ్యూనికేషన్స్ విభాగం టెలికాం సేవల సంస్థలను ఆదేశించినట్లు సమాచారం. తొలుత 4జ , 5జ వంటి నెట్‌వర్క్‌లలో ఈ సేవను అందుబాటులోకి తీసుకురానున్నారు. 2జ, 3జ నెట్‌వర్క్‌లు, ల్యాండ్‌లైన్ కనెక్షన్లకు సంబంధించి అమలు విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలించనున్నారు.అబొంఖ విధానంలో ఫోన్‌కు ఇన్‌కమింగ్ కాల్ వచ్చినప్పుడు నంబర్‌తో పాటు కాల్ చేస్తున్న వ్యక్తి పేరు కూడా స్క్రీన్‌పై కనిపిస్తుంది. ఈ ప్రక్రియలో కొన్ని అంశాలను తెలుసుకోవాలి.కాంటాక్ట్స్‌లో నంబర్ ఉంటే: ఫోన్‌లో ఇప్పటికే సేవ్ చేసుకున్న పేరు కనిపిస్తుంది.నంబర్ సేవ్ చేయకపోతే: టెలికాం ఆపరేటర్ వద్ద నమోదైన చందాదారుడి పేరు కనిపిస్తుంది.విదేశాల నుంచి వచ్చే కాల్స్: స్క్రీన్‌పై అని కనిపిస్తుంది. ఈ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి ప్రతి టెలికాం సంస్థ తన వినియోగదారుల పేర్లు, ఫోన్ నంబర్లకు సంబంధించిన డేటా

వైసీపీ 'సెల్ఫ్ గోల్' వ్యూహం !



విజయవాడ, అక్టోబరు 22,విజయవాడ మేయర్ ఎన్నికల పోరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వ్యూహం ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా ఉంది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలో ఎలాగైనా చిచ్చు పెట్టాలనే కుతంత్రంతో.. ఎన్నికల బరిలో ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకి వైసీపీ సోషల్ మీడియా, ద్వితీయ శ్రేణి నేతలు పరోక్షంగా పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం సాగిస్తున్నారు. ఈ ఎన్నికను ఎప్పటిలాగే పాత సామాజిక సమీకరణాలైన కమ్మ వర్సెస్ కాపు పోరుగా మార్చేయాలని చూస్తూ, ప్రధాన పోటీ వంగవీటి వర్సెస్ ఏబీవీ అన్నట్లుగా ఒక కృత్రిమ వాతావరణాన్ని సృష్టించేందుకు తాపత్రయపడుతున్నారు. కూటమి ఐక్యతను దెబ్బతీసి, కాపు-కమ్మ ఓట్లను చీల్చడం ద్వారా కూటమిలో రాజకీయ అగాధాన్ని సృష్టించాలనే కుయుక్తితోనే వైసీపీ ఈ పరోక్ష ప్రచారానికి తెరతీసింది. ఈ వికృత రాజకీయం నడుపుతున్న క్రమంలో వైసీపీ నాయకత్వం ఒక కీలకమైన ప్రాథమిక వాస్తవాన్ని పూర్తిగా విస్మరిస్తోంది. బరిలో స్వయంగా తమ పార్టీ తరపున అధికారిక అభ్యర్థి ఒకరు పోటీలో ఉన్నారన్న సంగతినే తాడేపల్లి వర్గాలు గాలికొదిలేశాయి. సొంత అభ్యర్థి గెలుపు కోసం వ్యూహాలు రచించి, క్షేత్రస్థాయిలో పార్టీ ఓటర్లను ఏకం చేయాల్సిన వైసీపీ.. ప్రత్యర్థి కూటమిని దెబ్బకొట్టే ఏకైక అజెండాతో స్వతంత్రంగా బరిలో ఉన్న ఏబీవీని భుజానకెత్తుకోవడం వారి రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావుపై తప్పుడు కేసులు బనాయించి, నిరంతరం వేధించిన వైసీపీ నేతలే.. నేడు రాజకీయ ప్రయోజనాల కోసం ఆయనకు అనుకూలంగా నెరేటివ్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు.క్షేత్రస్థాయి రాజకీయ సమీకరణాలను నిశితంగా పరిశీలిస్తే.. వైసీపీ పన్నిన ఈ వల చివరకు వారికే ఉచ్చుగా మారే స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కూటమి వర్గాల్లో కమ్మ, కాపు సామాజిక వర్గాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్లంతా పూర్తి సమన్వయంతో కూటమి అభ్యర్థి వంగవీటి వెంటే ఏకతాటిపై నిలబడుతున్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ఓటు బ్యాంకు అత్యంత పటిష్టంగా ఉండటంతో.. ఎంతటి కుల రాజకీయాలు రేపినా కూటమి ఓట్లలో చీలిక తెచ్చే అవకాశమే లేదని తేలిపోయింది. కానీ, వైసీపీ చేస్తున్న పరోక్ష ప్రచారం వల్ల ఆ పార్టీకి చెందిన సంప్రదాయ ఓటర్లు, క్యాడర్ తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.సొంత పార్టీ నాయకత్వమే పరోక్షంగా ఏబీవీకి ప్రాధాన్యం ఇస్తుండటంతో.. వైసీపీ అభ్యర్థిపై నమ్మకం కోల్పోయిన ఆ పార్టీ కేడర్, ద్వితీయ శ్రేణి ఓటర్లు వైసీపీని కాదని నేరుగా ఏబీవీ వైపు మళ్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంటే కూటమి ఓట్లను చీల్చాలనుకున్న వైసీపీ పన్నాగం బూమరాంగ్ అయి.. చివరకు వైసీపీ సొంత ఓటు బ్యాంకే ఏబీవీ ఖాతాలోకి వెళ్లి, ఆ పార్టీ అభ్యర్థి డిపాజిట్ కూడా గల్లంతయ్యే దుస్థితి దాపురిస్తోంది. కూటమి ఓట్లన్నీ సంపూర్ణంగా వంగవీటికే దక్కనుండగా.. ఇటు వైసీపీ ఓట్లు రెండుగా చీలిపోయి, ఏబీవీకి దక్కే పరోక్ష మద్దతుతో వైసీపీ సొంత చేతులతోనే తన గొయ్యి తాను తవ్వుకుంటున్న సెల్ఫ్ గోల్ వ్యవహారంగా మారుతోంది.

తిరుపతి మేయర్ పీఠం అంత ఈజీకాదా ..!

తిరుపతి:తిరుమల శ్రీవారు కొలువైన తిరుపతి కార్పొరేషన్ పరిధిలో ఎన్నికలు హాట్ హాట్‌గా సాగనున్నాయా? ఓటు బ్యాంకు వ్యవహారం ఇక్కడ కీలకంగా మారనుందా? అంటే.. తాజాగా మారుతున్న పరిణామాలను గమనిస్తే.. ఔననే సమాధా నమే వినిపిస్తోంది. దీనికి కారణం.. సీమ ప్రాంతంలోని కార్పొరేషన్లలో ఎక్కడా లేని విధంగా తిరుపతి కార్పొరేషన్‌లో నే పోటీ తీవ్రంగా ఉంది. మొత్తం 12 మంది మేయర్ పీఠం కోసం పోటీలో ఉన్నారు. వీరిలోనూ ప్రధానంగా వైసీపీ అభ్యర్థి నామినేషన్ సక్సెస్ అయింది.దీంతో కూటమి పార్టీల తరఫున పోటీలో ఉన్న అభ్యర్థి గెలుపు ఇప్పుడు నల్లేరుపై నడక అయితే కాదన్న అభిప్రా యం వ్యక్తమవుతోంది. వాస్తవానికి ఇతర ప్రాంతాల్లో చాలా వరకు వైసీపీ అభ్యర్థుల నామినేషన్లను అధికారులు పలు కారణాలతో తిరస్కరించారు. కానీ, తిరుపతి విషయానికి వస్తే.. వాసుదేవ్ యాదవ్ నామినేషన్ ను అనుమతించారు. చిన్నపాటి వివాదాలు తలెత్తినా.. అధికారులు సర్దుకుపోయారు. ఇక, ఈ సీటును కూటమి పార్టీల్లో టీడీపీకి కేటాయిం చారు. ఈ పార్టీ తరఫున మన్నెం శ్రీనివాస ప్రసాద్ బరిలోకి దిగారు.ఈయన కాకుండా.. కమ్యూనిస్టులు బలపరిచిన అభ్యర్థి సహా.. స్వతంత్ర అభ్యర్తులు.. మొత్తంగా 12 మంది మేయర్ కోసం పోటీపడుతున్నారు. ఇక, నామినేషన్లు అన్నీ అధికారుల ఆమోదం పొందిన నేపథ్యంలో ఉపసంహరణ వ్యవ హారం పెద్దగా కలిసి వచ్చేలా కనిపించడం లేదు. దీంతో కీలకమైన స్థానంలో పోటీ ఖాయమని తెలుస్తోంది. కూటమి పార్టీల ఐక్యతతో పాటు తిరుపతి ఎంపీ, వైసీపీ నాయకుడు గురుమూర్తి సహా భూమన కరుణాకర్ రెడ్డి వంటి సీనియ ర్లకు కూడా ఈ ఎన్నిక బిగ్ టెస్టుగానే మారనుంది.



స్థానికంపై పట్టు..


భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబానికి తిరుపతి స్థానిక ఎన్నికల వ్యవహారంపై మంచి పట్టుంది. గతంలో విజయం దక్కించుకున్న అనుభవంతోపాటు.. సానుభూతి కూడా ఉన్న నేపథ్యంలో ఆయన ప్రచారం.. వైసీపీ అభ్యర్థికి కలిసి రానుందన్న అంచనాలు ఉన్నాయి. ఇక, కూటమిలో సఖ్యత ఇక్కడ కీలకంగా మారనుంది. అదేసమయంలో తిరుమల, తిరుపతి ప్రాంతాల్లో ఇటీవల తలెత్తిన కొన్ని వివాదాలు కూడా ఇక్కడ ఎన్నికల్లో ప్రచార అస్త్రాలుగా మారనున్నాయి. దీనికితోడు.. ఇండిపెండెంటు అభ్యర్థులు ఏమేరకు ఓటు బ్యాంకును ప్రభావితం చేస్తారన్న విషయంపై కూడా ఎన్నికల్లో విజయం ఆధారపడి ఉంటుందన్న చర్చ సాగుతోంది. ఏదేమైనా తిరుపతి స్థానం ఇప్పుడు వైసీపీ, టీడీపీలకు ప్రతిష్టాత్మకంగా మారిందనే చెప్పాలి.

కాక్రోచ్ పార్టీకి దీపావళి సెలవులు

న్యూఢిల్లీ, అక్టోబరు 22,కాక్రోచ్ జనతా పార్టీ లీడర్లు దీపావళి వరకూ సెలవులు ప్రకటించుకున్నారు. అప్పటి వరకూ ఎలాంటి ఆందోళనలు చేయబోమని దీప్కే ప్రకటించారు. ఈ ప్రకటనలకు కారణం వారి అంతర్గత నిస్సహాయతే ప్రధాన కారణమని సులువుగానే అర్థం చేసుకోవచ్చు. పార్టీ కీలక నాయకులు దాస్, రాంకా లాంటి వారు ఊహించని విధంగా జైలుపాలు కావడంతో కేడర్‌లో నైతిక స్థైర్యం పూర్తిగా దెబ్బతింది. అగ్రనేతల వెంటే ఉండి నడిపించాల్సిన ముఖ్యులే కటకటాల వెనక్కి వెళ్లేసరికి, రోడ్డెక్కి వారి కోసం పోరాడే దిక్కులేక శ్రేణులంతా ఎవరికి వారు సర్దుకుపోయి సైలెంట్ అయ్యారు.ఈ సంక్షోభ సమయంలో పార్టీకి అండగా నిలవాల్సిన ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖులు సైతం ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. నటుడు ప్రకాష్ రాజ్ సైతం వివాదాలకు దూరంగా ఒక వీడియోను విడుదల చేసి, తన వ్యక్తిగత పనుల్లో తాను బిజీ అయిపోయారే తప్ప పార్టీ కోసం క్షేత్రస్థాయిలో గళం విప్పే సాహసం చేయడం లేదు. పండుగ తర్వాత కూడా ఈ కాక్రోచ్‌లను సీరియస్‌గా పట్టించుకునే నాథుడే ఉండరు. ఒకప్పుడు హడావుడి చేసిన ఈ వర్గాన్ని, దేశంలోని జెన్-జీ యువత ఎప్పుడో పక్కనబెట్టి విడాకులు ఇచ్చేసింది. మారుతున్న ట్రెండ్స్, యువత ఆలోచనా విధానానికి తగినట్లుగా మారలేకపోవడంతో ఆ పార్టీ పూర్తిగా ఐసోలేట్ అయిపోయింది.కాక్రోచ్ జనతా పార్టీ ర్లాలన్నీ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తుల అనుబంధ సభ్యులుగా, సానుభూతిపరులుగా మారిపోయారనేది పరిశీలకుల మాట. తాత్కాలిక హంగామాతో సోషల్ మీడియాలో ట్రెండ్ కావచ్చె?మో కానీ, గ్రౌండ్ రియాలిటీలో నిలకడ లేని ఇలాంటి రాజకీయ ప్రయోగాలు ఎక్కువ కాలం మనుగడ సాగించలేవని మరోసారి రుజువవుతోంది.నాయకుల అరెస్టులు, మద్దతుదారుల వెనుకంజతో కాక్రోచ్ జనతా పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. దీపావళి తర్వాత హడావుడి చేద్దామనుకున్న ఆ పార్టీ వ్యూహాలు ఇక పారకపోవచ్చు. ప్రభుత్వం వీరిపై వ్యతిరేకత పెంచడమే కాదు.. ఇదే అదనుగా కఠినంగా వ్యవహరించనుంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోమని వీరి వద్ద బాండ్లు తీసుకుని దాన్నే వారి చేతులు కట్టేయడానికి అవకాశంగా ఉపయోగించుకుంటున్నారు.

మీరు జెన్ జీనా...

కాక్రోచ్ జనతా పార్టీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు సంబంధించిన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టులో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్ ధర్మాసనం వారి వయస్సును తెలుసుకున్న తర్వాత ఆ ఇద్దరు నాయకులు 'జెన్ జీ' కిందకు రారని వ్యాఖ్యానించారు. విచారణ సందర్భంగా.. పిటిషనర్ల తరఫున హాజరైన లాయర్ అభీక్ చిమ్మాని ఆ ఇద్దరు నాయకుల వయస్సు ఎంత అని జస్టిస్ ప్రసాద్ ప్రశ్నించారు. దాస్‌కి 27 ఏళ్లు, రంకాకి 32 ఏళ్లు అని న్యాయవాది కోర్టుకు తెలిపారు. "అలాగైతే మీరు జెన్ జీ కాదు. ఇంతకీ జెన్ జీ అంటే



ఏమిటి?" అని కోర్టు ప్రశ్నించింది.సాధారణంగా 1997 తర్వాత జన్మించిన వారిని 'జెన్ జీ ' అని పిలుస్తారని తెలియజేయగా.. 'అలాంటప్పుడు మీరు జెన్ జీ కారనేది స్పష్టం' అని కోర్టు పునరుద్ఘాటించింది. పిటిషనర్ల జుడీషియల్ కస్టడీని అక్టోబర్ 21 వరకు పొడిగిస్తూ స్పెషల్ ఎజ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారిస్తున్న సమయంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఈ సంభాషణ సోషల్ మీడియాలో కూడా చర్చనీయాంశమైంది. ప్రధాని మోదీ ఫోటోను సీజేపీ నాయకుడు అభిజీత్ దీప్కే పోస్ట్ చేస్తూ.. "జెన్ జీ అర్హత ఉన్న ఏకైక వ్యక్తి ఈయనే" అని రాసుకొచ్చారు. మేజిస్ట్రేట్ ఉత్తర్వులను సవాలు చేయడానికి 'రివిజన్' అనే ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులో ఉన్నప్పుడు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని కోర్టు ప్రశ్నించింది. "ఇది మీ రెండో సంఘటన.. మీరు గతంలో పూచీకత్తు నిబంధనలను ఉల్లంఘించారు. మీ అసలు పరిష్కారం రివిజన్ పిటిషన్‌లోనే ఉంది" అని కోర్టు వ్యాఖ్యానించింది.శాంతి భద్రతల నిబంధనలను రెండోసారి ఉల్లంఘించినప్పుడు కఠినమైన షరతులను విధించే హక్కు అధికారులకు ఉంటుందా లేదా అని కూడా ధర్మాసనం ప్రశ్నించింది. జంతర్ మంతర్‌ను ధర్నా చౌక్‌గా తొలగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని, ఆ నోటిఫికేషన్‌పై ఎలాంటి స్టే లేదని కోర్టు గుర్తుచేసింది. అటువంటి పరిస్థితుల్లో పిటిషనర్లు మళ్లీ ఆ ప్రాంతానికి వెళ్లడంపై సందేహం వ్యక్తం చేసింది.

దేవరగట్టులో రక్తసిక్తమైన బన్నీ ఉత్సవం

కర్నూలు,దసరా తరువాత జరిగే దేవరగట్టు బన్నీ ఉత్సవాలు రక్తసిక్తంగా మారాయి. బన్నీ జైత్రయాత్రలో భక్తుల మధ్య కర్రల సమరం నడిచింది. రింగులు తొడిగిన కర్రలతో పరస్పరం దాడులు జరుపుకున్నారు. అల్లరిమూకలు గాల్లోకి కాగడాలు విసిరాయి. ఈ సారి ఉత్సవంలో 80 మందికి గాయాలు అయినట్లు పోలీసులు నిర్ధారించారు.

డంపింగ్ యార్డ్ విముక్తి కోసం ఈటెల యాక్షన్ ప్లాన్...



హైదరాబాద్, జవహర్‌నగర్ డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర చేపట్టనున్నారు. ఈనెల 23న డంపింగ్ యార్డు బాధితులతో.. 25న మేధావులు, పర్యావరణవేత్తల తో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న దుర్వాసన, గాలి-నీటి కాలుష్యం, చెత్త నిల్వలు, మిథేన్ ఉద్గారాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ చెత్త నిర్వహణ కేంద్రాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రజారోగ్య భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలన్న డిమాండ్ ఈ పాదయాత్రతో మరింత బలపడే అవకాశం ఉంది.హైదరాబాద్‌లో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపుపై పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేసేందుకు బీజేపీ సీనియర్ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ రెడీ అయ్యారు. ఏళ్ల తరబడి దుర్వాసన, కాలుష్యం, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు మద్దతుగా ఈ నెల 27వ తేదీ నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. డంపింగ్ యార్డును అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్‌తో ఈ పాదయాత్ర కొనసాగనుంది. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఎంపీ ఈటల రాజేందర్ అడుగులు వేస్తున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై కార్యాచరణ రూపొందించేందుకు ఈటల రాజేందర్ ముందుగా బాధితులతో సమావేశం కానున్నారు.ఈ నెల 23వ తేదీన స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను ఈటల తెలుసుకోనున్నారు. ఆ తర్వాత ఈ నెల 25వ తేదీన డంపింగ్ యార్డు ప్రాంతంలోనే మేధావులు, పర్యావరణవేత్తలు, బాధితులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడు తున్న మిథేన్ వాయువు, పరిసర ప్రాంతాల్లో కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ఈ సమావేశాల్లో చర్చించే అవకాశం ఉంది. స్థానికుల అభిప్రాయాలు, నిపుణుల సూచనల ఆధారంగా పాదయాత్ర రూట్ మ్యాప్, ఇతర వివరాలను ప్రకటించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య కొత్తదేమీ కాదు. హైదరాబాద్ నగరంలో రోజూ ఉత్పత్తి అయ్యే చెత్తలో గణనీయమైన భాగాన్ని ఇక్కడికి తరలిస్తున్నారు. చెత్త నిల్వలు పెరిగిపోవడం, వ్యర్థాల నిర్వహణ, దుర్వాసన, గాలి-నీటి కాలుష్యంపై చుట్టుపక్కల నివాస ప్రాంతాల ప్రజలు చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు ప్రభావం జవహర్‌నగర్‌కే పరిమితం కాకుండా దమ్మాయిగూడ, నాగారం వంటి పరిసర ప్రాంతాలపైనా పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలం లో వ్యర్థాల నుంచి వెలువడే కలుషిత ద్రవాలు, భూగర్భ జలాల నాణ్యతపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దుర్వాసన కారణంగా రోజువారీ జీవనం ఇబ్బందిగా మారుతోందని, కాలుష్య సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్‌ను ఈటల రాజేందర్ తన పాదయాత్ర ప్రధాన అంశంగా తీసుకున్నారు. అయితే తరలింపు సాధ్యాసాధ్యాలు, ప్రత్యామ్నా య ప్రాంతం ఎంపిక, చెత్త నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాల్సి ఉంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు చర్చలోకి రావడానికి మరో ప్రధాన కారణం అక్కడి నుంచి వెలువడుతున్న మిథేన్ వాయు ఉద్గారాలపై వచ్చిన పరిశోధన నివేదికలుగా పేర్కొంటున్నారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజెల్స్ (యూసీఎల్ఏ)కు సంబంధి ంచిన 'స్టాప్ మిథేన్ ప్రాజెక్ట్' పరిశోధనలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి అధిక మోతాదులో మిథేన్ విడుదలవుతున్నట్లు అంచనా వేసినట్లు ప్రచురిత కథనాలు వెల్లడించాయి.ఆ నివేదికకు సంబంధించిన వివరాల ప్రకారం.. ఇక్కడ గంటకు సుమారు 5.9 టన్నుల మిథేన్ విడుదలవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పరిశీలించిన డంపింగ్ యార్డుల్లో జవహర్‌నగర్ నాలుగో స్థానంలో ఉన్నట్లు కూడా ఆ కథనాలు పేర్కొన్నాయి. మిథేన్ ఒక శక్తిమంతమైన గ్రీన్‌హౌస్ వాయువు. వాతావరణ మార్పులను వేగవంతం చేయడంలో దీనికి కీలక పాత్ర ఉంది. చెత్త కుళ్లిపోయే సమయంలో వెలువడే మిథేన్‌ను సమర్థంగా సేకరించడం,నియంత్రించడం,వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం పర్యావరణ పరిరక్షణలో ముఖ్యమైన చర్యలుగా ఉన్నాయి.

సొంత పార్టీ గెలుపుపై అపనమ్మకం ?



హైదరాబాద్, అక్టోబరు 22,ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మహా గర్జన భారీ బహిరంగ సభ వేదిక ఆకస్మికంగా హైదరాబాద్ నుంచి నవంబర్ 1న ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానానికి మారింది. తొలత ఈ జాతీయ స్థాయి శక్తి ప్రదర్శనను తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా నిర్వహించాలని భావించినప్పటికీ, అనూహ్యంగా వ్యూహాన్ని మార్చుకుని జాతీయ రాజధాని వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అడుగులు వేసింది. దీంతో తెలంగాణలోని గ్రామస్థాయి సర్పంచ్‌ల నుంచి శాసనసభ్యులు, ఎంపీలు , మంత్రుల దాకా అధికార యంత్రాంగం, పార్టీ కేడర్ అంతా హస్తిన బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ భారీ తరలింపు బాధ్యతను ఏఐసీసీ నేరుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ భుజస్కంధాలపై మోపడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ముందుగా అనుకున్నట్లుగా హైదరాబాద్‌లో ఈ సభను నిర్వహించకుండా చివరి నిమిషంలో వెనక్కి తగ్గడం వెనుక బలమైన రాజకీయ, ఆత్మరక్షణ కారణాలు ఉన్నాయనే ప్రచారం జోరందుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్న తరుణంలో.. స్వయంగా తమ సొంత పాలన సాగుతున్న రాజధానిలోనే జాతీయ స్థాయి నిరసన లేదా ఆందోళన సభను నిర్వహిస్తే, అది విపక్షాలకు బలమైన రాజకీయ అస్త్రంగా మారే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. "అధికారంలో ఉండి కూడా హైదరాబాద్‌లో సభ పెడుతున్నారంటే మీ ప్రభుత్వ గెలుపుపై మీకే నమ్మకం లేదా?" అని బీఆర్ఎస్, బీజేపీలు ప్రశ్నించే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ అధిష్టానం ఈ వెనకడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు గడుస్తున్న సమయంలో క్షేత్రస్థాయిలో రైతుల ఎల్ నినో నష్టపరిహారం, పవర్ ట్రూ-అప్ ఛార్జీల వడ్డన , మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై ప్రజల నుంచి వ్యక్తమవుతున్న అసంతృప్తి కూడా ఈ నిర్ణయంపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో సభ పెడితే జనసమీకరణలో ఏమాత్రం లోటుపాట్లు జరిగినా, లేదా ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందని విపక్షాలు ట్రోల్ చేసినా అది పీసీసీ విజయంపైనే పెను సందేహాలను రేకెత్తిస్తుంది. అందుకే, అధికారంలో ఉన్న సొంత గడ్డపై ఎలాంటి రిస్క్ తీసుకోకుండా సభను నేరుగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి తరలించడమే సురక్షితమైన మార్గమని భావించారు. ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో జరగనున్న ఈ మహా గర్జన కు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను సైతం సమీకరిస్తుండటంతో, దీని ప్రాధాన్యత జాతీయ స్థాయికి చేరింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం , నిరుద్యోగం వంటి అంశాలపై ఏఐసీసీ సమరశంఖం పూరిస్తోంది. ఈ క్రమంలోనే దక్షణాది నుంచి ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ నుంచి భారీ ఎత్తున జనసమీకరణ చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఏఐసీసీ భారం మోపింది. తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌ను హస్తినకు తరలించే బాధ్యతను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రం నుంచి ప్రతి నియోజకవర్గం నుంచి ప్రత్యేక రైళ్లు, బస్సులు ఏర్పాటు చేసి పదివేల మందికి పైగా ద్వితీయ శ్రేణి నేతలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లను ఢిల్లీకి తరలించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు కచ్చితంగా తమ అనుచరగణంతో ఢిల్లీలో హాజరవ్వాలని ఇప్పటికే అంతర్గత ఆదేశాలు జారీ అయ్యాయి. దీనివల్ల హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన భారాన్ని ఢిల్లీ తరలింపు ద్వారా భుజాన వేసుకున్నట్లయిందిహైదరాబాద్ సభ రద్దు వెనుక సొంత ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకునే డిఫెన్సివ్ వ్యూహం ఉన్నప్పటికీ, ఢిల్లీలో జాతీయ స్థాయి పవర్ షో ద్వారా రేవంత్ రెడ్డి సర్కార్ తన పట్టును అధిష్టానానికి నిరూపించుకోవడానికి ఇది ఒక అవకాశంగా మారింది. సొంత రాజధానిలో సభ పెట్టి ఉంటే వచ్చే విమర్శల నుంచి తప్పించుకున్న కాంగ్రెస్, ఇప్పుడు హస్తినలో ఏ స్థాయిలో జన సమీకరణ చేసి తన శక్తియుక్తులను నిరూపించుకుంటుందో నవంబర్ 1 నాటి మహా గర్జన స్పష్టం చేయనుంది.

సర్ పై నిరసనలు...నిర్మలమ్మ భర్త సైతం !

న్యూఢిల్లీ,ఆమె దేశానికే ఆర్థిక మంత్రి. అధికార ఎన్డీయేలో అత్యంత కీలకమైన పోర్ట్ ఫోలియోను చూస్తున్నారు. అంతకు ముందు తొలి మహిళా రక్షణ మంత్రిగా కూడా పనిచేశారు. దేశంలో ఎక్కువ బడ్జెట్లు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా కూడా ఉన్నారు. బీజేపీలో ఆమె కీలక నాయకురాలిగా ఉన్నారు. ఇక ఆమె భర్త పరకాల ప్రభాకర్ ఏపీ రాజకీయాల్లో తెలిసిన పేరు. లెఫ్ట్ భావజాలం ఉన్న ఆయన గతంలో ప్రజారాజ్యం పార్టీలో పనిచేశారు. 2014లో ఏపీలో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వంలో సలహాదారునిగా పనిచేశారు.

బీజేపీ విధానాలకు యాంటీగా :

ఇక ఎకనామిస్ట్ అయిన పరకాల ప్రభాకర్ బీజేపీ రైటిస్ట్ భావజాలానికి పూర్తి వ్యతిరేకం. ఆయన బహిరంగంగానే బీజేపీ ఆర్థిక విధానాలను విమర్శిస్తూ ఉంటారు. ఇక దేశంలో యాంటీ బీజేపీ ఉద్యమాలలో ఆయన చురుకుగా పాల్గొంటారు. ఓటు చోరీ మీద కానీ ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణల విషయంలో కానీ పరకాల ప్రభాకర్ ఎపుడూ గట్టిగానే మాట్లాడుతూ ఉంటారు. డిబేట్లలో పాల్గొని ప్రభుత్వం తీరుని తప్పుపడుతూంటారు.

సర్ కి వ్యతిరేకంగా :

ఈ నేపధ్యంలో సర్ కి వ్యతిరేకంగా ఈ నెల 23న జరిగే దేశవ్యాప్త నిరసనలలో పరకాల ప్రభాకర్ పాల్గొంటున్నారు. ఆ రోజున ఢిల్లీలో జరిగే నిరసనలలో ఆయన హాజరు కావడం ఇపుడు చర్చగా సాగుతోంది. పీపుల్ అగైనెస్ట్ సర్ అలియెన్స్ పేరుతో సీజేపీ తో పాటు సర్ ప్రక్రియను వ్యతిరేకిస్తున్న ఉద్యమకారులు, ఇతర ప్రముఖులు అంతా కలసి ఈ కార్యక్రమాలలో పాల్గొంటారని అంటున్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు ప్రకాష్ రాజ్, రైతు నేత రాకేష్



టికాయత్, మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ సహా అనేక మంది పాల్గొంటున్నారు.

దేశ రాజధానిలోనే :

దేశ రాజధాని ఢిల్లీలోనే పరకాల ప్రభాకర్ పాల్గొనే ఈ కార్యక్రమం ప్రభుత్వానికి యాంటీగానే అన్నది తెలిసిందే. మరి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నారు. దాంతో బీజేపీ మీద పరకాల విమర్శలు మరింత ఆసక్తిని పెంచనున్నాయి. రాజకీయాల్లో కానీ సిధాంతాలలో కానీ ఎవరైనా భిన్నమైన ఆలోచనలు చేయవచ్చు. అందులో అన్న దమ్ములు భార్యభర్తలు అని కాదు కుటుంబ సభ్యులలో భిన్నాభిప్రాయాలు అన్నవి సహజం. అయితే నిర్మల బీజేపీ ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న క్రమంలో